## విగ్రహం వివాదంపై...15మంది బైండోవర్

**ఆమనగల్లు, అక్టోబర్03, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో నెలకొన్న విగ్రహ వివాద స్థలంలో నమోదైన 15మంది వ్యక్తులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. పద్మశాలి సంఘంకు చెందిన 8మంది, రజక సంఘంకు చెందిన 7మందిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ జాల ఉపేందర్ తెలిపారు. పట్టణంలోని సర్వేనెం 670, 672 స్థలంలో రెండు వర్గాలు తమదే హక్కు అంటూ ఆంధోళన చేశారు. రజకులు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయగా, పద్మ శాలీలు మార్కేండేయ దేవాలయ మెట్ల మార్గాన్ని ఆక్రమించి విగ్రహం ఏర్పాటు చేశారని పెద్ద ఎత్తున ఆంధోళన చేశారు. అనుమతులు లేకుండా విగ్రహం ఏర్పాటు చేసినందుకు రజకులపై, జాతీయ రహ దారిని దిగ్భంధించి ప్రజలకు న్యూసెన్సు చేసినందుకు పద్మశాలీలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయి. అక్టోబర్31న స్థానిక ఆర్డిఓ ఎదుట హాజరై తమ వాదనలను వినిపించాలని నో టీసులు జారీ చేసినట్లు సిఐ జాల ఉపేందర్ తెలిపారు. కాగా సమస్య పరిష్కారం అయినంతవరకు వివాద స్థలం దిక్కు వెళ్ళరాదని ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు. కాగా రెండు వర్గాలకు చెందిన 15మం దిని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా ఒక్కొక్కరూ రూ. 1లక్ష రూపాయలు వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు సిఐ జాల ఉపేందర్ వివరించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

# తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

**-విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**బొంరాస్‌పేట్,అక్టోబర్3,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితాఇంద్రరెడ్డి,జిల్లా జడ్‌పి చైర్మన్ సునితామహేందర్‌రెడ్డి,ఎంపి మాన్నేం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మె ల్యే పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండల పరిధిలోని దుద్యా ల్ నూతన మండలంలో తహసీల్దార్,ఎంఈఓ కార్యలయాలను ప్రారంభించారు.నూతన మండలాల ఏర్పాటుతో ప్రజలకు పరిపాల న సౌలభ్యంగా ఉంటుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన తర్వత అనేక సంక్షేమ పథకాలనుప్రజలకు అందిస్తూనే ప్రజలకు పాలనను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మంత్రి అన్నారు.రాష్ట్రం ఏర్పాడిన తర్వత 10జిల్లాలను 33జిల్లాలకు పెంచడం జరిగిందన్నారు.రైతుల కోసం 24గంటలపాటు ఉచిత విద్యుత్ అందించినఘనత ఒక తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. రైతుబంధు పథకం ద్వార పంట పెట్టుబడి సహాయం కోసం ఎకా రకు 10వేలు అందిచడంతోపాటు రైతుబీమా ద్వార రైతు మరణిస్తే వారి కుటుంబానికి 5లక్షల రూపాయాలు అందించి వారినిఆదుకో వడం జరుగుతుందన్నారు.వర్షాపు నీటిని ఒడిసిపట్టకపోవడంతో బోర్లలో నీరులేక ఎండిపోవడం జరిగేదని దీంతో రైతులు చాలా ఇబ్బంది పడేవారని,కానీ రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో అనేక సాగునీటి ప్రాజేక్టులతోపాటు అవసరమైనప్రాంతాల్లో నిర్మించడం జరిగిందన్నారు.అంబేద్కర్ కలలుకన్నటువంటి సమాజాన్ని చూడాల న్నదే సిఎం ధృడ సంకల్పమనిదళితుల కోసం దళితబంధు పథకం ద్వార 10లక్షలు ఆర్థిక సహాయం చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖమంత్రి.

వారి జీవితాల్లోవెలుగులు నింపడం జరుగుతుందన్నారు.మా పాలన మాకు ఉండాలన్న గిరిజనులు కోరుకున్న వారికి తాండలను ప్రత్యేక గ్రామాపంచాయతీలుగా మార్చడం జరిగిందన్నారు.గిరిజనులకు 6శాతం నుండి 10శాతంకు రిజర్వేషన్లను పెంచి వారికిగిరిజబంధు ఇస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటన చేయడం జరిగిందని అన్నారు.రాష్ట్రం ఏర్పాటైన తర్వత మరుగున పడిన సంస్కృతిని వెలుగులోకి తీసుకురావడం జరిగిందని,పరిపాలన సౌలభ్యం కోస మే నూతన మండలాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని ఎంపి మాన్నే శ్రీనివాస్ అన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాండలుగా ఉన్న వాటిని గ్రామపం చాయతీలుగా ఏర్పాటుచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకు పాలనను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.రైతు బీమా పథకం రైతులకు ఎంతో ధీమానీస్తుందని అన్నారు.ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవెర్చడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేయడం జరిగిందని ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ప్రజల కోరిక మేరకు తాలుకలో 3కోత్త మండలాలను ఏర్పాటు చేయడం జరిగిం దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల,జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్,జడ్‌పిటీసి చౌహన్ అరుణదేష,ఎంపిపి హేమీబాయి,పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి,తాలు అధికారప్రతి నిధి టీటీ రామునాయక్,రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు చాంద్‌పాషా,కోట్ల యాదగిరి,వైస్‌ఎంపిపి సుదర్శ న్‌రెడ్డి,కోఅప్షన్ మైహిమూద్,తాలుక యూత్ నాయకులు నరేష గౌడ్,మాడిగె శ్రీనివాస్,రవిగౌడ్,ఎంపిటిసిలు ఎల్లప్ప, తిరుపత య్య,శ్రావణ్‌గౌడ్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,పార్టీ నా యకుల,కార్యకర్తలు పాల్గోన్నారు.



సమావేశంలో పాల్గోన్న ప్రజలు

## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

**-సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి,జాన్‌శ్యాంసన్**

**-డయాల్సిస్ పేషంట్లకు ఆసరా ఫించన్ల కార్డులు పంపిణీ చేసిన వైనం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు, డిఆర్‌ఓ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 3, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను,వినతులను, ధరఖాస్తులను సంబంధిత జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్ లు పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నుంచి 13 ధరఖాస్తులు,వినతులు, ఫిర్యాదులు అందాయి. జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్‌లు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తులకు అధికారులు స్పందించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని దయాల్సిస్ పేషంట్లకు ప్రభుత్వ ఆసరా ఫింఛన్లకార్డులను జిల్లా అదనపు కలెక్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త :** తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రం లోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో అమ్మవారు శ్రీకనకదుర్గాదేవిగ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో దసరా పండుగను పురస్కరించుకుని శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. శ్రీగాయిత్రీమాత రోజుకో అవతారంగ భక్తులకు అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారిని దర్శించుకున్న భక్తజనం

### తాండూరులో పట్టపగలు

# సినీ పక్కీలో చోరీ

**- బ్యాంక్‌లో డబ్బులు లెక్కిస్తుండగా టోకరా**

**- దొంగనోట్లు ఉంటాయి జాగ్రత్త అంటూ**

**- రూ .7500 దోచుకెళ్లిన కేటుగాడు**

**- తాండూరు ఎస్‌బీఐ బ్యాంకులో ఘటన**



బ్యాంకు వద్ద బాధితునితో వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

**తాండూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరులో పట్టపగలు సినీ పక్కీలా చోరీ జరిగింది. అవసరం కోసం బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసిన వ్యక్తికి ఓ కేటుగాడు టోకరా పెట్టాడు. బ్యాంకు అధికారులు దొంగనోట్లు ఇస్తారు.. డబ్బులు లెక్కించుకొని మా ర్చుకో అంటూ.. మాయమాటలు కలిపి సదరు వ్యక్తి డబ్బులు లెక్కిస్తుండగా రూ.7500 దోచుకొని పారిపోయాడు. బాధితుడు తేరుకునే లోపు బయట ఉన్న మరో వ్యక్తితో కలిసి బైక్‌పై పరారయ్యాడు. ఈ సంఘటన తాండూరు పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబందించి బాధి తుడు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సాయిపూర్ ప్రాంతానికి చెందిన గిరిబాబు తన వ్యక్తిగత అవసరాల కోసం పట్టణంలోని సావుకార్‌పేట్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) మెయిన్ బ్రాంచ్‌లో డబ్బులు డ్రా చేసేందకు వచ్చా డు. బ్యాంకులో రూ. 22వేల నగదు డ్రా చేశాడు. అయితే, బ్యాంకులో తచ్చాడు తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి గిరిబాబు వద్దకు వెళ్లి బ్యాంకులో దొంగనోట్లు ఇస్తుంటారు జాగ్రత్త అంటూ.. మరోసారి డబ్బులు లెక్కించుకో అంటూ మాటలు కలిపాడు. ఈక్రమంలో బాధితుడు డబ్బులు లెక్కింస్తుండగా వెంటనే గుర్తు తెలియ ని వ్యక్తి గిరిబాబు చేతులో నుండి రూ.7500 నగదు దోచుకొని పరారయ్యాడు. అప్పటికే బ్యాంకు బయట బైక్‌పై ఉన్న మరోవ్యక్తితో కలిసి అక్కడి నుండి పారిపో యాడు. అప్రమత్తమైన గిరిబాబు వెంటనే తేరుకొని కేకలు పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు బ్యాంకు వద్దకు చేరుకొని బాధితునితో మాట్లాడారు. జరిగిన సంఘటనపై బ్యాకుతోని సీసీ కెమెరాలను పరిశీ లించారు. నిందితుడు బైక్‌పై ముర్షత్ దర్గా వైపు వెళ్లినట్లు స్థానికులు తెలపడంతో పోలీసులు అటువైపు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

### -టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**కొడంగల్,అక్టోబర్ 3ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు,ఎంపీ రేవంత్‌రెడ్డి అన్నారు. కొడం గల్ మండలంలోని అంగడిరైచూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.సోమవారం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు ఆయన పార్టీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గత ఎన్నికల ముందు మోసపూరిత హమీలతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను విస్మరించిందని విమర్శించారు.కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు తన హయంలోనే కొనసాగాయని,ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవ ర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చే యాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గోడల వెంకట్‌రెడ్డితో పాటు పలు వురు నాయకులున్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందా రం ప్రశాంత్,నాయకులు ఆనంద్‌రెడ్డి,సంజీవ్‌రెడ్డి తదితరులున్నారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ నాయకులు

# ఘనంగా సద్దుల బతుకమ్మ

**-గురుకుల్‌లో వేడుకలు..పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుం దని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇక్కడ 7వ రోజునే సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. గురుకుల్ మైదానంలో జనచై తన్యసేవాసమితి, స్వామి వివేకానంద యూత్, యువజనసంఘాల సం యుక్త ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్-జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ నేతృత్వంలో బతుకమ్మ సంబరాలు ఉత్సా హంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి డైరక్టర్ ప్రీతిరెడ్డిలు ముఖ్యఅతిథిగా విచ్చేసి బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీభవాని ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారిని వారు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్ ఉమ్మడి మండలంలో ఘట్‌కేసర్ పట్ట ణంలోనే మొదటగా ఏడురోజులు నిర్వహించి బతుకమ్మ వేడుకలను ముగి స్తారు. పట్టణంలోని వివిధ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మలను తీసుకువచ్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. మైదా నంలో మైమాస్ట్‌లైట్లు, డీజే శబ్దాల మధ్య బతుకమ్మ, దాండియా, కోలా టం, పాట, ఆటలతో సంబరాలు ఘనంగా జరిగాయి. మంత్రి కోడలు



ఘట్‌కేసర్ గురుకుల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ (దుర్గామాతకు ప్రీతిరెడ్డి పూజలు)

ప్రీతిరెడ్డి మహిళలతో బతుకమ్మ నృత్యాలు చేస్తూ ఉత్సాహ పరిచారు. ప్రజలు బతుకమ్మ వేడుకలను తిలకించడానికి భారీ తెరను ఏర్పాటు చేశా రు. అనంతరం బతుకమ్మలను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనులో నిమజ్జనం చేశారు. ప్రతియేటా గురుకుల్‌లో సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలువురు కౌన్సిలర్లు, స్వామి వివేకానంద, జనచైతన్యసేవాసమితి, యువజన సంఘాల సభ్యు లు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భం గా మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులను నిర్వహకులు శాలు వాలతో సన్మానించారు.



గౌడవెల్లి గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అత్వెల్లిలో బతుకమ్మతో యువతి

**మేడ్చల్ మండలంలో**

**మేడ్చల్, అక్టోబర్ 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆయా గ్రామా ల్లో 9వ రోజు మహిళలు రంగురంగుల బతుకమ్మలనుపెద్ద ఎత్తున పేర్చి ప్రధాన కూడళ్ల వద్ద పెట్టి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా గ్రామాల చెరువుల వద్దకు తీసుకెళ్లి అక్కడ కూడ బతుకమ్మ ఆడి పోయిరావమ్మ బ తుకమ్మ అంటూచెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ వల్లే బతుకమ్మ పండుగకు గుర్తింపు

**కొత్తూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆడపడుచులకు అందిస్తున్న బతుకమ్మ కానుక మహిళలకు అరుదైన గౌరవంగా నిలిచిందని మున్సిపల్ చైర్‌పర్స న్ బతుక లావణ్యదేవేందర్ యాదవ్ తెలిపారు. సోమవారం కొ త్తూర్ పురపాలిక తిమ్మాపూర్‌లో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చంద్ర కళరాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే బతుకమ్మ కానుక వల్ల రాష్ట్ర మహిళలకు అరు దైన గౌరవం దక్కిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, పండుగలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ కానుకగా తెలంగాణ ఆడపడుచులకు చీర



బతుకమ్మ చీరలు అందజేస్తున్న చైర్‌పర్సన్

లను పంపిణీ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలీ రవిందర్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనా ర్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, చంద్రయ్య, నర్సింహ్మాగౌడ్, దేవేందర్‌గౌడ్, నరసింహ్మా, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## సింహ వాహనంపై ఊరేగిన అనంత పద్మనాభుడు

**వికారాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

దసర ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆలంపల్లిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సో మవారం స్వామివారు సింహ వాహనంపై పుర వీధుల్లో ఊరేగారు. స్వామివారి ఊరే గింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పల్లకిని మేసేందుకు భక్తులు పోటీ పడ్డారు. దారి పొడుగునా స్వామివారికి భుక్తులు పూజలు చేస్తూ స్వామివారి నామ స్మరణ చేశారు. స్వామివారి నామ స్మరణతో పుర వీధులు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పద్మనాభం, ప్రధాన అర్చకులు శేషగిరి పంతులు, ఆలయ ఈఓ నరేం దర్, కార్యదర్శి శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సింహ వాహనంపై ఊరేగుతున్న శ్రీ అనంత పద్మనాభుడు

# అదుల్ బదుల్

**-పేరు ఒకరిది ఉద్యోగం మరొకరు**

**-ఆడిందే ఆటగా పాడిందే పాట**

**-ఏకంగా రికార్డు సెక్షన్ అప్పగించిన అధికారులు**

**-ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైనం**

**-అన్నీ తెలిసిన తెలియనట్లు వ్యవహరిస్తున్న పై అధికారులు**

**-ఇబ్బందులు పడుతున్న మండల వాసులు**

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 03,(ప్రభాతవార్త):**

రాజకీయ రంగంలో ఒకరికి బదులు మరోకరు విధులు నిర్వహిస్తు కనబడ డం చూస్తుంటాము. భార్య లేదా తల్లి లేదా మరెవరైనా మహిళలు పదవిలో ఉంటే ఇంట్లో ఉన్న పురుషులు పదవులు,పెత్తనం చేస్తుంటారు. వారు పద వులలో లేకున్న ఉన్నట్లు పెత్తనం చెలాస్తు ఉంటారు. కాని జిల్లెడు చౌదరి గూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఓ వీఆర్‌ఏ బదు లు ఆమె కుమారుడు విధులు నిర్వహిస్తున్నాడు. వీఆర్‌ఏ విధులు నిర్వహి స్తే బాగానే ఉండునేమో కాని ఇతను ఏకంగ జునియర్ అసిస్టేంట్‌గా విధు లు నిర్వహిస్తుండడం ఆచ్చర్యకరం. ప్రజా ప్రతినిధులు ఒకరికి బదులు మ రోకరు తమ విధులు నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేస్తు ఎవ్వరి భాద్యతలు వారే నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ని బంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాని ఏకంగ ప్రభుత్వ మండల కార్యాలయంలో ఒకరికి బదులు మరోకరు విధులు నిర్వ హిస్తున్నారు. ఈ విషయం తెలిసిన సంబంధిత అధికారులు ఎందుకు ప ట్టించుకోవడం లేదని మండల వాసులు వాపోతున్నారు.

**ధర్నాలో వీఆర్‌ఏలు**

తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తు రాష్ట్రవ్యాప్తంగ జులై 25నుంచి వీఆర్‌ఏలు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలోనే జిల్లెడు చౌదరిగూడ మండలంలోని 26మంది వీఆర్‌ఎలు ధర్నాకు పూనుకున్నారు. ఇందులో చెన్నారెడ్డి గూడ వీఆర్‌ఏగా గౌసియా బెగం బదులు ఆమె కుమారుడు రహిమాన్ విధులు నిర్వహిస్తున్నాడు. ఇత ను ధర్నాలో పాల్గొనక పోగ కేవలం రికార్డు సెక్షన్‌కే పరిమితం అయ్యాడు.

**వాటా ఎవరేవరికి**

జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో జునియర్ అసిస్టేంట్ పోస్టు గత జనవరి నెల నుంచి ఖాళీగా ఉంది. మండ లంలో భూ రికార్డుల కోసం రైతులు ధరఖాస్తు చేసుకోవడం వల్లన రికార్డు సెక్షన్‌ను తాత్కాలికంగ ఓ వ్యక్తికి అప్పజెప్పారు. దీంతో ఆ వ్యక్తి ఆడిందే ఆట పాడిందే పాటగ వ్యవహరిస్తున్నాడు. భూ రికార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్న వారు రికార్డు సెక్షన్‌లో ఎంతో కొంత డబ్బులు ఇవ్వంది నకల్‌లు బయటకి రావు. అయితే రికార్డు సెక్షన్‌లో వసూలు చేస్తున్న డబ్బులు ఎవ రేవరికి ఎంతా ఇవ్వాలన్నది సెక్షన్‌లో దమ్మిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి నిర్ణయిస్తాడట. రికార్డు సెక్షన్ నుంచి వస్తున్న నకల్‌లపై ఎవరి సంతాకాలు ఉంటే వారికి కొంత చెల్లించాల్సి ఉంటుందని తెలిసింది. ప్రతి రోజు ఎంత వసూలు అవుతుంది ఇందులో ఎంతమంది బాగస్వాములు అని లెక్కలు వేసి సాయంత్రం పంపకాలు జరుతున్నట్లు సమాచారం. రికార్డు సెక్షన్ నుంచి రోజు డబ్బులు వస్తుండటంతో అక్కడ విధులు నిర్వహిస్తున్నది డ





జిల్లెడు చౌదరిగూడ తహసీల్దారు కార్యాలయం

మ్మీ వ్యక్తి అయిన ఎవ్వరు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజల, రైతుల నుంచి అందినంత దండుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతా ధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయంలో ఎవ్వరి విధులు వారే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు, రైతులు కోరుతున్నారు.

### జునియర్ అసిస్టేంట్ లేరు

జిల్లెడు చౌదరిగూడ తహసీల్దారు కార్యాలయంలో జునియర్ అసిస్టేంట్ ఎవ్వరు లేరు అందువల్లన వీఆర్‌ఏ కుమారున్ని సహాయంగ తీసుకున్నా ము. అతనికి ఎలాంటి పోస్టు లేదు. ఇక్కడ ఎవ్వరు లేకపోవడం వల్లన అతనితో పని చేయించుకుంటున్నాము.

**-విజయ్‌కుమార్ తహసీల్దారు,**
**జిల్లెడు చౌదరిగూడ మండలం.**

## రైతులకు 20గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి

**షాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
ప్రభుత్వం రైతులకు 20గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వం కనీసం 56గంటల కూడా నాణ్యంగా అందించలేకపోతుందన్నారు. వ్యవసాయానికి 20గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందేలా పంట భీమా సౌకర్యం కల్పించాలన్నారు. పార్టీలకతీతంగా రైతులు సంఘటితం కావాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పెంటయ్య, సత్యనారాయణరెడ్డి, మండల కమిటీ సభ్యులు చంద్రబాబు, వీరేశం, మహేందర్‌రెడ్డి, రైతులు అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, బాల్‌రాజ్, సుదర్శన్‌రెడ్డి, రామయ్య, బీమయ్య, వెంకటయ్య, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## అవుశాపూర్‌లో ఘనంగా దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు


అవుశాపూర్‌లో దుర్గామాత శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా హోమం పూజల్లో పాల్గొన్న టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామంలో దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం మండపం వద్ద భక్తులు హోమం పూజలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి దంపతులతో పాటు ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ పోచిరెడ్డి, స్థానిక పంచాయతీ సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు పన్నాల ప్రతాప రెడ్డి, కొట్టి మోహన్ రెడ్డి, కొత్త జగదీశ్, కావలి జంగయ్య, మచ్చ శ్రీనివాస్, కొలిచేలిమే సత్యనారాయణ, జిల్లాల రాజశేఖర్, వై. బాస్కర్ రెడ్డి, గుర్రం వినయ్ రెడ్డి, గడీల నవీన్, బోనాల నిఖిల్, కొత్త సుకేశ్, గుండె భాను తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన శ్రీవర్ధన్‌రెడ్డి


బండి సంజయ్‌తో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, అక్టోంబర్ 3, (ప్రభాతవార్త) :**
దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారి దీక్షలో ఉన్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను సోమవారం కరీంనగర్‌లోని అమ్మవారి ఆలయంలో బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి స్థానిక మీడియాతో మాట్లాడుతూ... బండి సంజయ్‌తో షాద్‌నగర్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి చర్చించామని శ్రీవర్ధన్‌రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తున్నామని, గ్రామీణ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. బండి సంజయ్‌ను కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్, రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## కులవృత్తి దారులకు డప్పులు పంపిణీ



**మేడ్చల్ అక్టోబర్3,ప్రభాతవార్త :**
కులవృత్తులను నమ్ముకుని ఎంతోమంది ఆధారపడి ఉన్నారని దానివల్లనే వారు జీవన ఉపాధి పొందుతున్నారని హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త డాక్టర్ ఆర్.మల్లారెడ్డి పేర్కొన్నారు.సోమవారం మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని కుల వృత్తుల వారికి డప్పులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఎంతో మంది కులవృత్తులపై ఆధారపడి జీవనం పొందుతున్నారని వారికి సరైన అవకాశాలు లేక వెనకబడుతున్నారని అన్నారు.అనంతరం పూడూరు గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకొని గ్రామ ప్రముఖ న్యాయవాది నక్క మల్లికార్జున్ నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పరిశుభ్రతకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేయడం సంతోషంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామ స్వచ్ఛతకు వారు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నీరుడి రఘు,వార్డు సభ్యులు జనార్ధన్ యాదవ్,యాటవెల్లి హన్మంత్ రెడ్డి,మల్లెల కృష్ణ యాదవ్,తులసి శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు తుపాకుల కృష్ణ,మిరిదొడ్డి భిక్షపతి,బక్క శేఖర్,నాయకులు అమరేందర్ రెడ్డి,నక్క శ్రీనివాస్,కోలా సాయిలు,బోదరి మధు యాదవ్,జీ.పరమేష్ ముదిరాజ్,బక్క నరేందర్,ఏర్పుల మహేందర్, ఇ.అశోక్ యాదవ్,నర్సా గౌడ్,దేవక వెంకటేష్,పంచాయతీ సిబ్బంది మహేందర్ రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,నాగరాజు,తోర్రి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి

**షాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్ తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు తనవంతుగా రూ.1లక్ష ఇస్తానని హామీ ఇవ్వడంతో సోమవారం రజక సంఘం నాయకులు ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, నాయకులు రాము, హరికుమార్, సురేష్, యాదగిరి, నర్సింలు, శ్రీశైలం, యాదయ్య, చిన్నయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.


టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న రజక సంఘం నాయకులు

# తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ

-బతుకమ్మ పండుగను అధికారికంగా జరిపే ఎకైక రాష్ట్రం తెలంగాణయే
-పేద, ధనిక తేడా లేకుండా ఊరు, వాడలో బతుకమ్మ సంబురాలు
-బతుకమ్మ చీరల తయారీతో నేతన్నలకు ఉపాధి
-విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:**
ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తుందని, ఊరు..వాడ, ప్రతి గల్లీలో పేద, ధనిక తేడా లేకుండా తెలంగాణ ఆడ బిడ్డలు బతుకమ్మ సంబురాల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరమని విద్యా శాఖా మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌డీఏ, ఐసీడీఎస్, పురపాలక సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాలకు మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. బతుకమ్మకు ఎంతో గౌరవం లభించిందని, గత 8 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 300 కోట్ల ఖర్చుతో మహిళలకు బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చీరల మెక ప్రేమ, అభిమానం దాగుందన్నారు. గతంలో ఎంతో మంది నేత కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకునేవారని, సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి కల్పించాలానే చీరలు నేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. పుట్టింటి వారు ఇచ్చిన చీరాల భావించి కేసీఆర్ ప్రభుత్వం అందించిన చిరు కానుకగా బతుకమ్మ చీరలను ఆడపడుచులు స్వీకరించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చినప్పటి ఎండి మంచిగా వర్షాలు కురిసి చెరువులు నిండి సంవృద్ధిగా పంటలు పండుతున్నాయని, గతంలో చెరువులలో నీరు లేక బతుకమ్మలు అలాగే వదిలేసి వచ్చేవారమని గుర్తు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఎన్నో రకాల ఆసరా పెన్షన్లు అందించడం జరుగుతుందని, దయాలైసిస్ రోగులకు పెన్షన్లు అందించాల్సిన అవసరము ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో గల 114 మంది దయాలైసిస్ రోగులకు మంత్రి పెన్షన్ పత్రాలు అందజేశారు. బతుకమ్మలు అందంగా తయారు చేసిన డిఆర్డిఏ కు మొదటి బహుమతిగా రూ.10 వేలు, ఐసిడియస్ శాఖకు రెండవ బహుమతిగా రూ.5 వేలు, ప్రోత్సాహక బహుమతులు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితారెడ్డి అందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగు రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం వల్ల 9 రోజుల పాటు మహిళలు బతుకమ్మ సంబురాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తంగేడు, గుగ పూలతో బతుకమ్మ పేర్చడం సంప్రదాయ ఆచారం అన్నారు. ఇలా తయారు చేసిన బతుకమ్మలు నీటిలో నిమర్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం నివారించచ్చిడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ, బతుకమ్మ పండగ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తొమ్మిది రోజుల పాటు శక్తి స్వరూపిణి అయిన అమ్మవారుని వివిధ రూపాలలో పూజించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తొమ్మిది రోజుల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో అధికారికంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, పరిగి శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ఎంపీపీ చంద్రకళ, డిఆర్‌డిఓ కృష్ణన్, జిల్లా శిశు సంక్షేమ అధికారి లలితా కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డీఈఓ రేణుకా దేవి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మల్లేశం, డీటీఓ కోటాజీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర, ఆర్డీఓ విజయకుమారి, తహసీల్దార్ షర్మిల, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి


బతుకమ్మను ఎత్తుకున్న కలెక్టర్ నిఖిల


బతుకమ్మ ఆడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ నిఖిల, మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులు

## శ్రీదుర్గాదేవి అవతారంలో....

**ఆమనగల్లు, అక్టోబర్03, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసరశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులు పూజలు చేస్తున్నారు. ఆలయ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. విద్యుత్ దీపాలు, ప్రత్యేక అలంకరణతో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయం శోభాయమానంగా విరజిల్లుతుంది. నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయంలో జరుగుతున్న హోమాలు, వ్రతాలు, పూజలతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది. కాగా సోమవారం నాటికి దేవినవరాత్రి ఉత్సవాలు 8వరోజుకు చేరుకున్నాయి. అమ్మవారు శ్రీదుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవాలలో నిత్యపూజలు జరిగాయి. కాగా తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ కార్పోరేషన్ చైర్మన్ రామరావది లక్ష్మినారాయణ ఉత్సవాలకు హాజరైనారు. ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు ఆలయ సంప్రదాయం ప్రకారం చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మినారాయణ అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాంమోహన్‌గుప్త చైర్మన్‌ను శాలువాతో సత్కరించి శ్రీకన్యకపరమేశ్వరి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టి బికుమాండ్ల యాదయ్యగుప్త, బికుమాండ్ల పాండయ్య, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మా, బికుమాండ్ల శ్రీనివాస్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, జూలూరి గోపాల్‌గుప్త, కండె పాండురంగయ్య, మంచుకొండ విష్ణు, కొట్ర మల్లేశ్, కృష్ణ, రాజలింగం, నర్సింహ్మా, అర్థం లక్ష్మయ్య, రాగిద్ది లక్ష్మినారాయణ, విజయ్, గోపాల్, శ్యాంసుందర్, బికుమాండ్ల అనుదీప్, దొంతు పెంటయ్య, రవి, విడియాల ఆనంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లులోని శ్రీకన్యపరమేశ్వరి దేవినవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర ఇండస్ట్రీయల్ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

-లక్ష్మాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ
-జగ్గంగూడలో శ్రీదుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేసిన మంత్రి వైనం
-మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి మల్లారెడ్డి


లక్ష్మాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించిన దృశ్యం,పాల్గొన్న ఎంపిపి,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, లక్ష్మాపూర్, మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాల్లో, శ్రీదుర్గామాత పూజా కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. సోమవారం రాత్రి మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఆ తరువాత సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొని బతుకమ్మ ఆట ఆడారు. లక్ష్మాపూర్ గ్రామంలో చిన్నారులు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో మంత్రి పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. అదే విధంగ మూడుచింతలపల్లి గ్రామంలోనూ సద్దుల బతుకమ్మ సంబరాల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఉద్దెమర్రి గ్రామంలోనూ సద్దుల బతుకమ్మ సంబరాల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. జగ్గంగూడలో దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత (విగ్రహం) అమ్మవారిని మంత్రి మల్లారెడ్డి పాల్గొని దర్శించుకున్నారు. మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో మంత్రి పాల్గొని అటు మహిళలను, ఇటు ప్రజాప్రతినిధులను ఉత్తేజపరిచారు. సద్దుల బతుకమ్మ పండుగలో మంత్రి పాల్గొనటంతో ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, సర్పంచులు సింగం అంజనేయులు, జామ్ రవి, సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, వై.అనురాధరవీందర్‌రెడ్డి, ఎంపిటిసిలు పి.నాగరాజు, సుగుణ సర్వన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, ఆయా గ్రామాల పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు, టిఆర్ఎస్ నాయకులు సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.


మహిళలతో కలిసి బతుకమ్మ ఆట ఆడుతున్న మంత్రి మల్లారెడ్డి దృశ్యం

## విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థిక సహాయం



**మొయినాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
తనకు అత్యంత సన్నిహితుడు కీర్తిశేషులు మాసగళ్ల లక్ష్మణ్‌దాస్ కుమారుడు అక్షయ్ రాజ్, ఇంజనీరింగ్ చదువుకు చేవెళ్ల కు చెందిన చేవెళ్ల బేగరి వెంకటేష్ సోమవారం ఆయన నివాసంలో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశాడు, గత ఏడాది అగస్టు 20న కరోనా అనే భయంతో మొయినాబాద్ మండల మాసగళ్ల లక్ష్మణ్ అకాల మరణం చెందిన విషయం తెలిసిందే, విద్యను అభ్యసించుటకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో మాసగళ్ల లక్ష్మణ్ కుటుంబ ఆర్థిక సమస్యలు, బేగరి వెంకటేష్ దృష్టికి రాగ వెంటనే స్పందించిన వెంకటేష్ అక్షయ్‌రాజ్, ఇంజనీరింగ్ చదువుకు ఆర్థిక సహాయం అందించారు, ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది పేద విద్యార్థులకు, లక్ష్మణ్ గారు బ్రతి ఉన్నప్పుడు ఆర్థికంగా మరియు అన్ని విదాల సహాయం చేశారని గుర్తుచేశారు, లక్ష్మణ్ పుత్రునికి విద్య కోసం ఇబ్బంది పడితే ఈ సమాజమే సిగ్గుతో తలదించుకోవాల్సిందని ఆయన అన్నారు. అక్షయ్‌రాజ్‌కు నావంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి కృష్ణారెడ్డి, చేవెళ్లకు చెందిన వెంకట్ రెడ్డి, మొయికర్రోళ్ల శ్రీధర్ తధితరులు పాల్గొన్నారు,

### మృతుడి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**వికారాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన గొల్ల రాజేష్ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు.. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్.కొండల్ రెడ్డి ఆదేశానుసారం స ర్పంచ్ సురేందర్ రెడ్డి సోమవారం గ్రామంలోని మృతుడు కుటుంబ సభ్యు ల ం పరామర్శించి రూ. 5 వేలు నగదు అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు సంజీవ్, తదితరులు ఉన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషి చేస్తామని ట్రస్టు చైర్మన్ కొండల్‌రెడ్డి పేర్కొన్నారు.

## జమ్మిచెట్టును నాటిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు


హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల మధ్య దసరా పండుగను పురస్కరించుకుని రావణాసుర దహన ప్రాంగణంలో జమ్మిచెట్టును తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు నాటిన దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త**
హకీంపేట్,సింగాయిపల్లి గ్రామాల మధ్య దసరాపండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రావణాసుర దహన ప్రాంగణంలో జమ్మిచెట్టును తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు నాటారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల పరిధిలో జమ్మిచెట్టును ఆయన నాటారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ కె.సురేష్, వార్డులకు చెందిన నాయకులు కె.రాజు, లక్ష్మణ్, సారధి, రాజామధుసూదన్, నాగేశ్, కన్నయ్య, నాగేశ్వర్‌రావు, మూర్తి, హనుమంతరావు, శ్రీనివాస్, రంగయ్య, రంగారావు, యాదగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజీని నేరుగా పైపులైనులో కలిపారని ఫిర్యాదు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో డ్రైనేజీ నీటిని సెప్టిక్ ట్యాంకులో కలుపకుండా నేరుగా పైపులైన్‌లో కలిపారని బొక్కొనిగూడకు చెందిన కట్ట హరినాథ్‌రెడ్డి సోమవారం మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్ బి2లోని సర్వేనంబర్లు 237, 246లలో వాడుకలో ఉన్న సెప్టిక్‌ట్యాంకు మురికిని డ్రైనేజీలైను కలిపారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా కాలనీ మురికిని సెప్టిక్ ట్యాంకులలోకి పంపిస్తున్నారని ఇప్పుడు మాత్రం సెప్టిక్ ట్యాంకులోకి వెళ్లకుండా నేరుగా డ్రైనేజీలో కలుపుతున్నారని పేర్కొన్నారు. ఈ మురికి నీటిని పశువులు తాగే అనారోగ్యానికి గురయ్యే ఆస్కారముందని, సంపు ద్వారా మాత్రమే మురికి బయటకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని హరినాథ్‌రెడ్డి కోరారు.

## డాక్టర్ చింతామోహన్‌కు మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి ప్రధాన కార్యదర్శి


కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ నెంబర్ డాక్టర్ చింతామోహన్‌ను సన్మానిస్తున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి

**షాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
ఏఐసీసీ అధ్యక్షునిగా బరిలో ఉన్న మల్లిఖార్జున ఖర్గేకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ నెంబర్ డాక్టర్ చింతామోహన్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవరామ్ సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, చెవిటి రవీందర్, బండి ప్రభాకర్ ఉన్నారు.

## చౌదరిగూడలో ఘనంగా నవరాత్రులు..హోమం


చౌదరిగూడలో దుర్గామాత మండపం వద్ద హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
చౌదరిగూడలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీసీతారామాంజనేయస్వామి ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద సోమవారం దుర్గాష్టమి సందర్భంగా హోమం నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య పలువురు దంపతులు హోమంలో భక్తి, శ్రద్దలతో పాల్గొన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని నిత్యం వివిధ రుపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు పసులాది నవ్య నర్సింగ్ రావు, బోజిరెడ్డి దంపతులు, నిర్వహకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, అక్టోబర్ 3. ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటనమేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంబీహార్ రాష్ట్రానికి చెందిన ఎండి కలిమూర్ రహమాన్ (29) మేడ్చల్ పట్టణంలో నివాసముంటూస్థానిక పారిశ్రామిక వాడలోని రాక్‌వెల్ కంపనీలో పని చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం కంపనీకని మరో కార్మికుడి భానుచందర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపైమేడ్చల్ నుండి వెళుతున్నారు. ఈ క్రమంలో హీరో షోరూం ముందు 44వ జాతీయ రహదారిపై ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా బైక్‌ను బానుచందర్ సడన్ బ్రేక్ వేయగా వెనుకాల కూర్చున్న రహమాన్ రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో వెనుకాల నుంచి గుర్తు తెలియని లారీ అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులుమృతదేహన్ని మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ మేడ్చల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

## అయినాపూర్,దోమలో దుర్గామాత పూజలు

**దోమ.అక్టోబర్ 3 ప్రబాతవార్త :**
మండల పరిధిలోని ఐనాపూర్, దోమలో గ్రామములో సోమవారం దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అయినారూర్‌లో రేషన్‌డీలర్ అనితసిద్ది రాములు దంపతులుగ్రామస్తులు పూజలు చేశారు.దోమలో గ్రామ పంచాయతీ ఆవరణలో అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి అనంతరం రెండు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం జరిపారు.గ్రామ ప్రజలకు సదా ఉండాలని కోరుకున్నారు.అయినాపూర్‌లో పూజరిజంగం విశ్వంపంతులు,దోమలో రవి పంతులు పూజలు చేశారు.నేడు దుర్గష్టమి కావున అమ్మ వారు దుర్గామాత అవతారంలో దర్శనం ఇచ్చిందని తెలిపారు.ప్రతి రోజు గ్రామస్థులు దుర్గామాత ముందు దాండియా నృత్యం ఆట పాటలతో కోలహలంగా పండుగను గ్రామ ప్రజలు జరుపు కొంటున్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar, Hyderabad, is dealing with financing business in the course of business **Smt. PATHULOTH MANGA W/o SRINIVAS** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece and parcel of Residential House No.1-11 (Assessment No.202), admeasuring area 120 Square Yards or 100.33 Square Meters having plinth area of Ground Floor 405 Square Feets plinth area of 405 Square Feet, total plinth area 810 Square Feet with RCC Roof, situated at Bandalemoor Village, Manchal Mandal, Ranga Reddy District under Bandalemoor Grampanchayat and Bounded by: North: House of P.Pandu, South: House of Ganchaya, East: Road and West: House of P.Komiti, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044, Email: Nagasri_valli@yahoo.co.in Mobile: 9395375845

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తాండూరులో**

**తాండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ సంబురాలు తాండూరు పట్టణంలో ఘనంగా జరుపుకొన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్‌లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ నీరజ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పా ల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకొన్నారు. కాలనీ మహిళలు రకరకాల పూలతో చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి సంబరంగా బతుకమ్మ ఆట ఆడుతూ పాటలు పాడారు. అదేవిదంగా బతుకమ్మలతో ఊరెగింపు నిర్వహించారు.

**కోట్‌పల్లి మండలంలో**

**కోట్‌పల్లి, అక్టోబర్ 03 ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో మంగళవారం నాడు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ వేడుకలో మహిళలు, చిన్నారులు కోలాటలతో నృత్యాలు చేస్తు బతుకమ్మ సంబరాల్లో మునిగి తేలారు, గ్రామంలో మహిళలు చిన్నారులు తమతమ ఇల్లాలో బతుకమ్మలను తయ్యారు చేసి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో సంబరాల్లో మునిగి తేల్యారు, ఈసందర్బంగా గ్రామ సర్పంచు పి. పాండు రంగారెడ్డి, మాట్లాడుతూ, పువ్వులతో ప్రకృతితో స్వరూపిణీ అయిన ఆడబిడ్డలతో ప్రాణాధారానికి మూలాలలో ఒకటైన నీటికి సంబంధం కలిగిన పంచభూతాత్మకమైన పండుగ. సబ్బండ వార్గాల వారు ప్రకృతితో మమేకమై అమ్మవారికి హృదయ పుష్పాంజాలి ఘటించే వేడుకనే



మంబాపూర్‌లో బతుకమ్మను పూజిస్తున్న మహీళల

బతుకమ్మ అని అన్నారు, ఎనిమిది రోజులుగా తీరోక్కపూలతో ఎంతో అనందంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం అది కుడా చివరి రోజు సద్దుల బతుకమ్మ ఆడబిడ్డలంతా ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మోత్కుపల్లి వైస్ ఎంపీపీ ఉమాదేవి, ఉప సర్పంచు సురేష్, మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పెద్దలు అంజీరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు,

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలో వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. గత తొమ్మిది రోజులుగా భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ సోమవారంతో ముగియనుంది. సద్దుల బతుకమ్మ పండుగ సందర్బంగా బతుకమ్మను తీరొక్క పూలతో అందంగా



బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు.



మోత్కుపల్లి గ్రామంలో బతుకమ్మ వేడుకలో పాల్గోన్న మహిళలు, చిన్నారులు,

ముస్తాబు చేశారు. బతుకమ్మను పూజిస్తు ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. నిండిన చెరువులు పచ్చని పంట పోలాలు పక్కన ప్రకృతితో మమేకమై తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆట పాటలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేక సాంసృతిక వాతవరణాన్ని సంతరించుకున్నాయి. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని పలువురు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# అమ్మను నిష్టతో కొలిస్తే సర్వశుభాలు : అన్నం రాజు

**-ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ సుమిత్ర సురేష్**



**నాగారం అక్టోబర్3,ప్రభాతవార్త :**

అమ్మలగన్న అమ్మ శ్రీమహాశక్తి దుర్గాదేవిని నిష్టతో కొలిచేవారికి సకల ఆశీర్వాదాలు కలుగాయని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ అన్నం రాజు సుమిత్ర సురేష్ అన్నారు.దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 20వ.వార్డు గోపి కృష్ణ కాలనీలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో నెలకొల్పిన అమ్మవారిని కౌన్సిలర్ అన్నం రాజు సుమిత్ర సురేష్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సభిక్షంగా ఉండాలని స్థానిక కౌన్సిలర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండపం నిర్వాహకులు కౌన్సిలర్ అన్నం రాజు సుమిత్ర సురేష్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో రామారావు ,శ్రీధర్, క్రిష్ణ, ప్రశాంత్,సుబ్రమణ్యం,అన్నం రాజు సంజీవ,అన్నం రాజు కృష్ణ, అన్నం రాజు ప్రియాంక,శ్రావణి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ గోదాంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



పీఏసీఎస్ గోదాంకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే,డీసీసీబి ఛైర్మన్

**దౌల్తాబాద్,అక్టోబర్ 03,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారంరోజు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,డిసీసీబి ఛైర్మన్ నిజాంపాషాలు పీఏసీఎస్ గోదాం(1 కోటి 84లక్షల)కు శంకుస్థాపన చేశారు.అనంతరం దలితబందు పథకం ద్వారా వచ్చిన వాహనాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఏ రాష్ట్రంలోలేని మరెన్నో పథకాలు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన అణగారిన వర్గాల అభ్యున్నతికి అనేక పథకాలను అందజేస్తున్నామన్నారు.దళితబంధు పథకం ద్వారా ఒకప్పుడు కూలీలుగా పనిచేసుకునేవారు నేడు ట్రాక్టర్,బుల్డోజర్,కార్ల ఓనర్లుగా అయ్యారని,పేదరికాన్ని పారదోలి ఆదాయాన్ని రెట్టింపు చేసిన మహానేత కేసీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్‌విజయ్‌కుమార్,జడ్పీటీసీ కోట్ల మహిపాల్,వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్‌లు, ఎంపిటీసీలు,సర్పంచులు,మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్ హైదర్



లబ్దిదారులకు పెన్షన్ అందజేస్తున్న సర్పంచ్

**పెద్దేముల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

ప్రజాసంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ హైదర్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంరేగొండిలో నూతన పెన్షన్ దారులకు సర్పంచ్ పెన్షన్‌ను అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ హైదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ కూడా లేవని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. అభివృద్ధి, సంక్షేమమే టిఆర్ఎస్‌పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిపిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## దళితులు ఆర్థికంగా ఎదుగేందుకే దళితబంధు

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



దళితబంధు లబ్దిదారుడికి వాహనాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

**కొడంగల్,అక్టోబర్ 3ప్రభాతవార్త**

దళితులు ఆర్దికంగా ఎదుగేందుకే దళితబంధు పథకం అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.దళితబంధు పథకం కింద మంజూరైన వాహానాని ్న సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్దిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నాడని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో సీఎం కేసీఆర్ ప్రతి లబ్దిదారుడికి రూ.10లక్షలతో వారు కోరుకున్న యూనిట్‌ను అందించడం జరుగుతుందన్నారు.పథకం కింద మంజూరైన డబ్బులు లబ్దిదారుడు తిరిగి చెల్లించాల్సి న అవసరం లేదన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని దళితులు ఆర్థికంగా ఉన్నత స్దానాలకు చేరుకోవాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్‌లతో పాటు టీఆర్ఎస్ నాయకులు నవాజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్టు

**బొంరాస్‌పేట్,అక్టోబర్3,ప్రభాతవార్త :**

దుద్యాల్ నూతన మండల ప్రారంభోత్స వానికివస్తున్న విద్యాశాఖ మంత్రి,ఎమ్మెల్యే ఈతర నాయకులను అడ్డుకుంటారని ప్రజసంఘాల నాయకులు,విఆర్ఏ నాయకులనుపోలీస్‌లు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని అరెస్టుల ద్వార ఉద్యమాలను ఆపలేరని సిఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య అన్నారు.అరెస్టు చేసిన వారిలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సూర్యానాయక్,విఆర్ఎలు మోహన్,కిష్టప్ప,రాములు,తదితరులు ఉన్నారు.



పోలీస్‌లు అరెస్టు చేసిన నాయకులు.

# మొదటి రోజు జోరుగా మోథోడిస్ట్ క్రీడా జాతర

**-28 గ్రామాల మోథోడిస్ట్ సంఘాల యువకులు పెద్ద ఎత్తున హాజరు**

**మొయినాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని జోరుగా మోథోడిస్ట్ క్రీడా జాతర మొదటి రోజు జోరుగా ప్రారంభించారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని మోథోడిస్ట్ చర్చీ ఆధ్వర్యంలో ఉన్నటువంటి 29 మోథోడిస్ట్ సంఘాల యువకులు దాదాపు 500 పైగా మోథోడిస్ట్ సంఘాల యువకులు క్రీడా జాతరలో పాల్గొన్నారు, సోమవారం మండల కేంద్రంలోని ఎమ్ఆర్‌సిఎచ్ స్కూల్ గ్రౌండ్‌లో ఉదయం 11 గంటలకు డిఎస్ రెవ.బి. విజయ రత్నం చేతుల మీదుగా ప్రార్దన, వాక్యబోధన చేసి క్రీడాలను ప్రారంభించారు, ఈ క్రీడాలు మోథోడిస్ట్ మొయినాబాద్ జిల్లా యుత్ ఫెలోషిప్ అధ్యక్షుడు బోడ రాహుల్ ఆధ్వర్యంలో క్రీడాలను నిర్వహించారు, ఈ సందర్బంగా డిఎస్ రెవ.బి. విజయరత్నం మాట్లాడుతూ మొయినాబాద్ జిల్లాలో ఉన్నటువంటి సంఘాలు ఈ క్రీడా జాతర ద్వార క్రీస్తు ప్రేమలో ఒకరికోకరు గెట్టుగెదర్‌లా ఉంటుందని ప్రతి ఒక్క సంఘం వారు ఒకరినోకరు పరిచయం చేసుకోని స్నేహభావం కోనసాగించి యేసుక్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరికరికి పరిచయం చేయడమే ఈ క్రీడా జాతర ముఖ్య ఉద్దేశమని అన్నారు, మోదటి రోజు క్రీడాకారులకు మధ్యహన భోజనం శ్రీరామ్‌నగర్ మెథోడిస్ట్ సంఘం భోజన ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాద్యాక్షులు శాబాద్ దర్శన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫిసర్స్ యూనియన్ అద్యక్షుడు డా.దేవనూర్ భీమ్‌రాజ్, ఎమ్ఆర్‌సిఎచ్ పూర్వ విద్యార్థులు, బి.సురేష్, మహేందర్, టిల్లు, బి.శ్రీనివాస్, పెద్దమంగళారం గ్రామ మాజి సర్పంచ్ రామక్రిష్ణ గౌడ్, తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అద్యక్షుడు ఉప్పరి



శ్రీనివాస్, రిపోర్టర్లు రాజు, వాసు, శ్రీధర్ తధితరులు పాల్గోని క్రీడా కారులను టాస్‌లు వేసి ప్రోత్సహించారు, జెన్‌రాజ్, లింగాల ప్రసాద్, హాజరయి యువకులను ప్రోత్సహించారు, పుప్పాల్‌గూడ సంఘం పెద్దలు, తధితరులు పాల్గొన్నారు. సోమవారం మోత్తం క్రికేట్, వాలీబాల్, త్రోబాల్, షాట్‌పుట్, చెస్, క్యారమ్ క్రీడాలను నిర్వహించారు, ఈ క్రీడల్లో పాల్గోన్న వారు మంగళవారం ఫైనల్ నిర్వహించనున్నట్లు అద్యక్షుడు రాహుల్ తెలిపారు, మంగళవారం పాటల పోటీలు, తగ్గాఫర్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు, అద్యక్షుడు రాహుల్ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నమని, ఈ సారి చాల పెద్ద ఎత్తున యువతి, యువకులు పాల్గోన్నారని ఈ కార్యక్రమనాకి సహకరించిన డిఎస్.రెవ.బి. విజయరత్నం జిల్లా అధికారికి, మరియు ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు, ఆర్గనైజర్స్ వట్టినాగులపల్లి చిరంజీవి, అడ్వైసర్ శ్రీకాంత్, చీఫ్ అడ్వైసర్ చేవెళ్ల ప్రభుచరన్, లింగాల ప్రశాంత్, న్యాలటి రవిస్వామ్, పాస్టర్లు ఇమానియేల్, చెంద్రయ్య, రత్నం, విజేయ్ కుమార్, వినోద్‌కుమార్, స్యామ్‌సన్, శ్రీధర్, లాజర్, దాస్, జోయేల్,తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

బతుకమ్మ చీరల పంపిణీతో తెలంగాణ ఆడపడుచులకు గౌరవమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ మండలంలోని మక్తగూడ, గూడూరు, మల్లాపూర్ గ్రామాల్లో సోమవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, జడ్పీవైస్ ఛైర్మెన్‌గణేష్, ఎంపీపీ మధుసూదన్‌రెడ్డితో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగ సందర్బంగా బతుకమ్మ చీరలతో తెలంగాణ ఆడపడుచులకు గౌరవం దక్కిందని తెలిపారు.నియోజకవర్గంలోని ఆడపడుచులంతా సుఖసంతోషాలతో బతుకమ్మ పండుగ జరుపుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాల పండుగలను సమదృష్టితో చూస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. అందులో భాగంగా బతుకమ్మ పండుగ కానుకగా చీర లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, టీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, పెంటనోళ్ల యాదగిరి, శివశంకర్‌గౌడ్,మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు కాట్నా రాజు, సత్తయ్య, సాయిలు, రవినాయక్, ఉపసర్పంచ్ పిన్నింటి హరిత; దయానంద్‌గుప్తా, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## రెండోసారి స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు రావడంపై హర్షం



ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి రెండోసారి కేంద్రప్రభుత్వ స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు రావడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దిల్లీలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయమంత్రి కౌశిల్ కిషోర్ చేతుల మీదుగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని, కమీషనర్ వసంతలు అవార్డు పొందిన సందర్భంగా నాయకులు సన్మానం చేశారు. ఆదివారం రాత్రి ఛైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ ఘట్‌కేసర్‌కు చేరుకోగా టిఆర్ఎస్‌పార్టీ నాయకులు బాణాసంచా కాల్చుతూ స్వాగతం పలుకుగ ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈమేరకు సోమవారం ఇడబ్ల్యుఎస్‌కాలనీ నాయకులు ఛైర్‌పర్సన్ నివాసానికి వెళ్లి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. మున్సిపల్ టిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, దంతాల వెంకటయ్య, నాగభూషణం, బండారు రాందాస్. సోమసాని వెంకటేష్, దంతూరి గోపాల్‌గౌడ్, అబ్బగొని నందగోపాల్‌గౌడ , గోరకంటి రవీందర్, నజీర్, సత్యనారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో :** పురపాలక సంఘం కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేనేజర్ అంజిరెడ్డిలను నాయకులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఛైర్‌పర్సన్ జాతీయ స్థాయిలో మున్సిపల్‌కు అవార్డు రావడానికి సహకరించి కౌన్సిలర్లకు, అధికారులకు, పారిశుద్య కార్మికులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. 5వ వార్డు కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ, మాజీవార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్, నాయకులు ఎండి. సిరాజుద్దిన్, పల్లె విజయ్‌గౌడ్, స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, కెఎల్ఆర్‌నగర్ కాలనీ వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి దస్తులు పంపిణీ



మున్సిపల్ సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న కౌన్సిలర్

**మేడ్చల్ అక్టోబర్3,ప్రభాతవార్త :**

స్వచ్ఛ మున్సిపాలిటీకి మున్సిపల్ సిబ్బంది చేస్తున్న సేవలు ఎనలేనివని కౌన్సిలర్ జాకట దేవరాజ్ పేర్కొన్నారు.సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ .వార్డు సంబంధించిన మున్సిపల్ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులను కౌన్సిలర్ జాకట దేవరాజ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

## దేవరయాంజాల్‌లో ముదిరాజ్ సంఘం కమిటీ ఎన్నిక



దేవరయాంజాల్‌లో ముదిరాజ్ సంఘం కమిటీకి ఎన్నికైన వారిని అభినందించిన సభ్యులు

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ముదిరాజ్‌సంఘం కమిటీని సభ్యులు సమావేశమై సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. దేవరయాంజాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గుడిసేని హరికృష్ణముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ఆర్కల అశోక్, సెక్రటరీగా ఈడంబోయిన వెంకటేశ, కోశాధికారులుగ గ్యారల ప్రవీణ్, గొడుగు నవీన్, సభ్యులుగా గొడుగు భాస్కర్, ఈడంబోయిన నాగరాజు, నీరుడు శ్రీకాంత్, మోర మహేశ్(ఎలిగలగూడ), అర్కల శ్రీనివాస్, గొడుగు విజయకుమార్, నీరుడు బాలకృష్ణ, మ్యాకల గణేశ్, బంటు శేఖర్, ఆదాసు రాజేశ్, మ్యాకల నర్సి ంగ్‌రావు, మోర నర్సి ంహ్మ(ఎలిగలగూడెం)లను ఎన్నుకున్నారు.

## ఘట్‌కేసర్‌లో దుర్గామాతకు ఘనంగా పూజలు



ఘట్‌కేసర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న దీక్షదారులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దుర్గామాతకు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని నిత్యం వివిధ రూపాలలో అలంకరించి నిత్య పూజాది కార్యక్రమాలు చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ రోడ్డులో మహంకాళీ దేవాలయ ఆవరణలో మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేసి అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను నిర ్వహిస్తున్నారు. దీక్షపరులు భక్తి, శ్రద్దలతో అమ్మవారిని పూజించి నిత్యం నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావిస్తున్నారు. ఎదులాబాద్‌రోడ్డు పూర్తిగా లైటింగ్ దగదగలాడుతుంది. అంబేద్కర్ విగ్రహం నుంచి మండపం వద్ద వివిధ సెట్టింగ్‌లతో ఆకర్షణీయమైన దేవతామూర్తులు, స్వాగతం తోరణాలు లైటింగ్ అందరిని ఆకట్టుకుంటుంది. ఈనెల 8న దుర్గామాతను పట్టణంలో అంగరంగవైభవంగా ఊరేగించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. ప్రతియేటా ఘట్‌కేసర్‌లో దుర్గామాత ఉత్సవాలను ఇక్కడ ఘనంగా జరుపుతున్నారు.

## దుర్గమాత అమ్మవారికి పూజలు చేసిన శ్రీనివాస్ రెడ్డి



దుర్గమాతని దర్శించుకున్న శ్రీనివాస్ రెడ్డి, తదితరులు

**తలకొండపల్లి అక్టోబర్3,ప్రభాతవార్త :** నవరాత్రులలో భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి,వెంకట్రావు పేట గ్రామంలో దుర్గామాత అమ్మవారికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించేలా అందరిని చల్లగా చూడాలని దుష్ట శిక్షణ విష్ట రక్షణ చేయాలని అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,టిఆర్ఎస్ మండల వర్కంగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపిపి రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,ఉప సర్పంచ్ రవి,రైతు సమన్వయ సమితి కన్వీనర్ సొప్పరి శ్రీను, గట్టుఇప్పలపల్లి టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,వెంకట్రావు పేట్ గ్రామ అధ్యక్షుడు కల్యాంకర్ రాజు,ఉపాధ్యక్షుడు కనుగుల జంగయ్య,గ్రామ పెద్దలు వజ్రం సేట్, రేణు రెడ్డి,మండల కృష్ణయ్య,శరత్ చంద్రశర్మ,కామాల్ వెంకటయ్య,కొత్తపల్లి వెంకటయ్య,ప్రశాంత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,శ్యామ్ రెడ్డి,గాజుల వెంకట్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,అశోక్,లింగం యాదవ్,దిలీప్ రెడ్డి,సామల కుమార,భాస్కర చారి,ప్రకాష్ గౌడ్,ఆదర్శ్,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్3,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో భారీగా కురిసిన వర్షానికి పోషమోని సమలమ్మ ఇంటిలోకి నీళ్లు రావడంతో ఆ కుటుంబ సభ్యులు చాలా ఇబ్బంది పడ్డారు.విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆ కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇంట్లోకి సరిపడా నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్,వార్డు సభ్యుడు యాదయ్య,విజయ్ యాదవ్,కారోబార్ రవికుమార్,గోద జంగయ్య, వెంకటయ్య, గ్రామస్తులు శ్రీను,శ్రీశైలం,సాయి,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపడకల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు



**తలకొండపల్లి అక్టోబర్3,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ముందు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభోవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున్న ఆట పాటలతో బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి శంకర్,దేవునిపడకల్ ఉప సర్పంచ్, రాజమోని తిరుపతి,ఆలయ అర్చకులు పరవస్తూ రామాచార్యులు,పడకల్ మాజీ సర్పంచ్ శంకర్,మాజీ ఎంపిటిసి కడమోని రవి,విద్య కమిటీ ఛైర్మన్ ఏ. లక్ష్మయ్య,జంగయ్య,రమేష్,స్వామి గౌడ్,ఆంజనేయులు,అధిక సంఖ్యలో గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## సరోజీని మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



**శంషాబాద్ అక్టోబర్3,ప్రభాతవార్త :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శంషాబాద్ పాత పట్టణంలోని సరోజిని మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.మహిళా మండలి అధ్యక్షురాలు సునంద ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ ఆటపాటల కార్యక్రమానికి నార్సి ంగ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా,టిఆర్ఎస్ మహిళా నాయకురాలు దీపా మల్లేష్ ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు.దాదాపు 40 సంవత్సరాలుగా సరోజిని మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ పూజలతో పాటు హిందు సంప్రదాయం ప్రకారం నిర్వహించే వివిధ పండుగలను నిర్వహించడం పట్ల వారు అభినందించారు.మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరి ఉమెన్స్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు కొలను రమాదేవి,స్వాతి శివ దత్త సాయి,నిర్మల అరుణ, భార్గవి,భాగ్య,అనిత, లక్ష్మీ, శోభ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో బాలికను తీసుకెళ్లిన యువకుడికి రిమాండ్

**శంషాబాద్ అక్టోబర్3,ప్రభాతవార్త :** ప్రేమ పేరుతో మైనర్ అమ్మాయిని తీసుకెళ్లిన యువకుడిని శంషాబాద్ పోలీసులు జైలుకు పంపించారు. శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన ఓ మైనర్ అమ్మాయిని ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి అదే గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజా ఖాన్ ఆమెను తీసుకొని వెళ్లిపోయాడు.ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలించి అతడిని అదుపుతోకి తీసుకొని రిమాండ్ పంపించారు.మైనర్ అమ్మాయిలను ప్రేమ పేరుతో మోసిగించే వారికి పది సంవత్సరాల జైలు శిక్ష విధించే సెక్షన్లు ఉన్నాయని ఇలాంటి నేరాలకు పాల్పడవద్దని ఆయన సూచించారు.